ప్రజాశక్తి
మంగళవారం 8 అక్టోబరు, 2024
5
శ్రీకాకుళం

డిపిఒగా భారతి సౌజన్య బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

జిల్లా పంచాయతీ అధికారిగా కె.భారతి సౌజన్య సోమవారం బాధ్యతలు చేపట్టారు. బదిలీ ప్రక్రియలో భాగంగా ఆమె కాకినాడ నుంచి శ్రీకాకుళం జిల్లాకు నియమితులయ్యారు. ఇప్పటివరకు ఆమె కాకినాడ డిపిఒగా విధులు నిర్వర్తించారు. జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన ఆమె జిల్లాపరిషత్ సమావేశ మందిరంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

భారతి సౌజన్య, డిపిఒ

రైతులకు న్యాయం జరిగేనా?

- భూముల తారుమారు వెనుక గత ప్రభుత్వ పెద్దల హస్తం
- పాపంలో రెవెన్యూ అధికారుల భాగం
- పెద్దఎత్తున చేతులు మారిన డబ్బులు
- 'మీకోసం'లో కొర్లాం రైతుల ఫిర్యాదు

తమ పంట పొలాలను చూపుతున్న రైతులు

రైతులకు వారసత్వంగా దఖలు పడిన కొర్లాం భూములపై ఒడిశాకు చెందిన ఓ వ్యక్తి చాలాకాలంగా కన్నేశాడు. అవకాశం కోసం కోసం ఎదురుచూశాడు. సరిగ్గా వైసిపి ప్రభుత్వం భూ సమగ్ర రక్షణ చట్టం పేరుతో భూములను రీ సర్వే చేస్తున్న విషయం తెలుసుకుని రంగంలోకి దిగాడు. రాజకీయ పలుకుబడి ఉపయోగించి వెబ్‌ల్యాండ్‌లో భూములన్నింటినీ తన తండ్రి పేరుతో మార్చుకున్నాడు. ఇందులో గత వైసిపి ప్రభుత్వంలో రాష్ట్ర, జిల్లాస్థాయి నేతల హస్తమున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. వైసిపి పెద్దల ఒత్తిళ్లకు తలొగ్గిన రెవెన్యూ అధికారులు ఈ పాపంలో భాగస్వామ్యమయ్యారన్న విమర్శలు వస్తున్నాయి. ఈ సందర్భంగా పెద్దఎత్తున డబ్బులు చేతులు మారినట్లు తెలుస్తోంది.

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి, సోంపేట

సోంపేట మండలం కొర్లాం గ్రామ రెవెన్యూ పరిధిలో సుమారు 800 ఎకరాల భూమి ఉంది. ఇందులోనే కొర్లాం గ్రామంతో పాటు లక్కవరం, బారువ, లక్ష్మీపురం, కుమ్మరిపాడు తదితర గ్రామాలకు చెందిన సుమారు 160 మందికి చెందిన 250 ఎకరాల భూమి ఉంది. ఈ భూములను ఒడిశా రాష్ట్రం జయంతపురానికి చెందిన భువనేశ్వర్ పాడి నుంచి 70 ఏళ్ల కిందట కొర్లాంకు చెందిన రైతులు కొనుగోలు చేశారు. వంశపారంపర్యంగా సంక్రమించిన ఆ భూములను వారి వారసులు అనుభవిస్తున్నారు. ఆ భూములు వంశపారంపర్యంగా వీరికి సంక్రమించినట్లు 1బి, అడంగల్ పత్రాలు, లింక్ డాక్యుమెంట్లూ ఉన్నాయి. భూములకు సంబంధించిన రిజిస్ట్రేషన్లూ జరుగుతున్నాయి. క్రయవిక్రయాలూ నెరపుతున్నారు. రైతుభరోసా, ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధులూ వారి ఖాతాల్లో జమ అవుతున్నాయి. రైతుల వద్ద ఉన్న డాక్యుమెంట్ల ఆధారంగా బ్యాంకులు రుణాలనూ అందిస్తున్నాయి. ప్రస్తుతం ఈ భూమికి సంబంధించి 1బి, అడంగల్ కాపీలు రాకపోవడంతో రైతుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. వెబ్‌ల్యాండ్‌లో వారి పేర్ల స్థానంలో ఒడిశా రాష్ట్రం జయంతపురానికి చెందిన భువనేశ్వర్ పాడి భక్షి పేరుతో ఇనాం భూములుగా నమోదు కావడం కారణంగా కనిపిస్తోంది.

గత ప్రభుత్వ పెద్దల హస్తం

భూముల రీసర్వే జరుగుతున్న విషయం తెలుసుకున్న భువనేశ్వర్ పాడి భక్షి మనుమడు కృచంద్ర పాడి రూ.వందల కోట్ల విలువ చేసే భూములను వశం చేసుకునేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టాడు. తన రాజకీయ పలుకుబడితో ఇక్కడి వైసిపి పెద్దలను ప్రసన్నం చేసుకుని తన పని కానిచ్చుకున్నాడని రైతులు చెప్తున్నారు. ఈ పాపంలో అప్పటి రెవెన్యూ అధికారుల హస్తం ఉన్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ప్రభుత్వ పెద్దల ఒత్తిళ్లతో రెవెన్యూ అధికారులు ఈ అన్యాయానికి ఒడిగట్టినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా పెద్దఎత్తున డబ్బులు చేతులు మారినట్లు తెలుస్తోంది. గ్రామస్థాయి రెవెన్యూ ఉద్యోగి నుంచి పై స్థాయి అధికారులకు సైతం ముడుపులు చేరాయని రైతులు చెప్తున్నారు. భూములు అమ్మేసినట్లు కృష్ణచంద్ర పాడి తండ్రికి తెలుసు కాబట్టి ఇన్నాళ్లు ఈ భూముల వైపు రాలేదని, భూముల రేట్లు విపరీతంగా పెరగడంతో అమ్మేసిన భూములను తన వశం చేసుకోవాలని చూస్తున్నాడని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భూములకు సంబంధించి అన్ని డాక్యుమెంట్లు తమ వద్ద ఉంటే రెవెన్యూ అధికారులు ఎలా మార్చేశారని వారు ప్రశ్నిస్తున్నారు.

'మీకోసం'లో కొర్లాం రైతుల ఫిర్యాదు

కొర్లాం అగ్రహారం భూములపై ఒడిశాకు చెందిన వ్యక్తికి రెవెన్యూ అధికారులు తప్పుడు హక్కు పత్రాలు ఇచ్చి ఎన్నో ఏళ్లుగా సాగు చేస్తున్న రైతులకు అన్యాయం చేశారని బాధిత రైతులు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన 'మీకోసం'లో ఫిర్యాదు చేశారు. గ్రామంలో సర్వే నంబరు 50 నుంచి 110 వరకు 14 ఎల్‌పి నంబర్లలో ఉన్న సుమారు 250 ఎకరాల భూమిని ఒడిశా రాష్ట్రం జయంతపురానికి చెందిన కృష్ణచంద్ర పాడి పేరుతో వెబ్‌ల్యాండ్‌లో మార్చేశారని చెప్పారు. తరతరాలుగా ఆ భూముల్లో సాగు చేస్తూ పూర్తి హక్కులు కలిగి ఉన్నామని చెప్పారు. తక్షణమే విచారణ చేసి రైతులకు ఆ భూములు అప్పగించాలని కోరారు.

కలెక్టర్ సిసిలో కంగారు

తమకు జరిగిన అన్యాయంపై 'మీకోసం'లో ఫిర్యాదు చేసేందుకు జిల్లా పరిషత్‌కు సోమవారం వచ్చిన కొర్లాం రైతులను చూసి కలెక్టర్ సిసి వై.వి ప్రసాద్ ఒకింత కంగారు పడ్డారు. భూ సమగ్ర సర్వే సమయంలో సోంపేట తహశీల్దార్‌గా ఆయనే ఉన్నారు. ఈ సమయంలోనే వెబ్‌ల్యాండ్‌లో రైతుల పేర్లకు బదులుగా ఒడిశాకు చెందిన భువనేశ్వర్ పాడి భక్షి పేరు నమోదైంది. జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్‌కు రైతులు వినతిపత్రం ఇచ్చిన వెంటనే ఆయన పక్కకు తీసుకువెళ్లి వెబ్‌ల్యాండ్‌లో పేరు మార్పు వెనుక తన ప్రమేయం లేదని నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. జెసి ఉన్నతాధికారులకు పంపిస్తారని, సమస్య పరిష్కారమైపోతుందని వారిని శాంతింపజేసేందుకు యత్నించారు. జెడ్‌పి సమావేశ మందిరం వరండాలో కొద్దిసేపు వారితో సంభాషించారు. జెడ్‌పి బయట మీడియాతో మాట్లాడుతున్న రైతుల వద్దకు మరోసారి వచ్చి ఈ అంశంపై మాట్లాడారు. సమస్య పరిష్కారమయ్యేలా చూస్తానని, ఆందోళన చెందొద్దని హామీనిచ్చారు.

త్వరలో జెసి పర్యటన

కొర్లాం భూముల అంశంపై జెసి ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ త్వరలో ఆ ప్రాంతంలో పర్యటించనున్నారని తెలిసింది. ప్రస్తుత పరిస్థితిపై తనకు నివేదిక ఇవ్వాలని జెసి ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ కలెక్టరేట్ డి-సెక్షన్ సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. కొర్లాం రైతులు 'మీకోసం'లో ఫిర్యాదు చేసిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నారు.

'మీకోసం'లో ఫిర్యాదు చేస్తున్న రైతులు

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ఇళ్ల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి

- లక్ష్యాలను త్వరితగతిన సాధించాలి
- కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

గృహ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టిసారించాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. గృహ నిర్మాణాలపై జిల్లాపరిషత్ సమావేశ మందిరం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆర్‌డిఒలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఒలతో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్‌తో కలిసి సోమవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రారంభం కాని నిర్మాణాలపై దృష్టిసారించాలని సూచించారు. గ్రామీణ, పట్టణ ప్రాంత పేదలకు లేఅవుట్లలో కేటాయించిన వాటితో పాటు సొంత స్థలాల్లో కట్టుకునేందుకు ప్రభుత్వం మంజూరు చేసిన గృహ నిర్మాణాలపై త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. లక్ష్యాలను పూర్తి చేయడానికి ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. అర్బన్ లేఅవుట్లలో కాంట్రాక్టర్లు అర్ధాంతరంగా పనులు నిలుపుదల చేశారని, వారితో మాట్లాడి తిరిగి పనులు పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. లేఅవుట్లలో విద్యుత్, నీరు, ఇతర మౌలిక వసతులు ఉండాలన్నారు. నిర్మాణాలకు ఇసుక అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఎక్కడైనా కొరత ఉందని లబ్ధిదారులు చెప్తే, వారికి సకాలంలో ఇసుక అందించేందుకు సంబంధిత శాఖలతో సమన్వయం చేసే బాధ్యతలను ప్రత్యేకాధికారులు తీసుకోవాలన్నారు. ఇళ్ల నిర్మాణాలను ఎంపిడిఒలు, మున్సిపల్ అధికారులు స్వయంగా వెళ్లి పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రత్యేకాధికారుల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలన్నారు. జిల్లాలో ఇళ్ల నిర్మాణాల లక్ష్యాలను సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్‌డిఒలు కె.సాయి ప్రత్యూష, ఎం.కృష్ణమూర్తి, హౌసింగ్ ఇన్‌ఛార్జి పీడీ జి.నగేష్, జెడ్‌పి సిఇఒ శ్రీధర్ రాజు, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రసాదరావు, ఎంపిడిఒలు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ లా యూనివర్శిటీ అసోసియేట్ టీచర్‌గా అపర్ణ

ప్రజాశక్తి - పొందూరు

అపర్ణ

దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్శిటీ అసోసియేట్ టీచర్‌గా మండలంలోని తోలాపికి చెందిన దుంపల అపర్ణ ఎంపికయ్యారు. అసోసియేట్ టీచర్‌గా బిసి-ఎ మహిళా విభాగంలో ఉన్న ఒకే ఒక్క పోస్టుకు ఎంపికైన ఆమె సోమవారం బాధ్యతలను చేపట్టారు. ప్రస్తుతం అపర్ణ ఎం.ఎల్ పూర్తి చేసి ఇదే యూనివర్శిటీలో పిహెచ్‌డి చేస్తున్నారు. అదే యూనివర్శిటీ టీచింగ్ ఫ్యాకల్టీగా ఎంపికయ్యారు. ఆమె తల్లిదండ్రులు దుంపల శ్రీనివాసరావు మండలంలోని లోలుగు జెడ్‌పిహెచ్‌ఎస్ లో, సుశీల లావేరు మండలం బెజ్జిపురంలో స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. అసోసియేట్ టీచర్‌గా ఎంపికైనా ఆమెకు కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దుంపల రామారావు, రిటైర్డ్ ఆర్‌ఐఒ దుంపల శ్యామలరావు, ఎపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి పప్పల తిరుమలరావు, వైసిపి మండల అధ్యక్షులు పప్పల రమేష్‌కుమార్, సర్పంచ్ ప్రతినిధి పప్పల రాధాకృష్ణ, పలువురు ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు అభినందనలు తెలిపారు.

వినతిపత్రం అందజేస్తున్న అంగన్వాడీ యూనియన్ నాయకులు

యాప్‌ల భారాన్ని తగ్గించాలి

ఐసిడిఎస్ పీడీకి అంగన్వాడీల వినతి

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

సమగ్ర మాతా శిశు సంరక్షణ కార్యక్రమాల నిర్వహణ పేరిట అంగన్వాడీ కేంద్రాల నిర్వహణకు తీసుకువచ్చిన యాప్‌ల భారాన్ని తగ్గించి ఒకే యాప్‌గా మార్చాలని, పెంచిన రికార్డు నిర్వహణ తగ్గించాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ వెల్ఫేర్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కె కళ్యాణి, ఉపాధ్యక్షులు పి.లతా భాయి కోరారు. సోమవారం ఐసిడిఎస్ ప్రాజక్టు డైరెక్టర్ బి.శాంతిశ్రీని కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏడు నెలల నుంచి ఆరేళ్లలోపు పిల్లలకు ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయాలని కోరారు. అంగన్వాడీ కేంద్రం నిర్వహణకు లబ్ధిదారుల జాబితా నమోదు, పోషణా ట్రాకర్ యాప్, బాల సంజీవిని యాప్‌లలో నమోదు చేస్తున్నామని, గర్భిణులు, బాలింతలకు ఎఫ్ఆర్ఎస్ ద్వారా టిహెచ్ఆర్ అందిస్తున్నామని, వీటితో పాటు ఐదు రికార్డుల్లో వాటిని నమోదు చేయాలని ఒత్తిడి చేయడంతో కేంద్రాల నిర్వహణపై తీవ్ర ప్రభావం చూపుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి తోడు ప్రభుత్వం రికార్డులు ఇవ్వకుండా ఒక్కొక్కరిపై రూ.వెయ్యి నుంచి రూ.1200 వరకు ఖర్చుపెట్టి రికార్డులు కొనమని ఒత్తిడి చేస్తున్నారన్నారు. రెండు పనులతో పనిభారం పెరిగిందని, ఫోన్లు సక్రమంగా పనిచెయ్యని పరిస్థితి ఉందని వివరించారు. కొన్ని ప్రాంతాల్లో నెట్ సిగ్నల్స్ లేక యాప్‌ల నిర్వహణ కష్టమవుతుందన్నారు. కొత్తగా ఏడు నెలల నుంచి ఆరేళ్లలోపు పిల్లలకు ఫోటోలు తీసి ఫుడ్ ఇవ్వాలని అధికారులు ఒత్తిడి చేస్తున్నా రన్నారు. దీంతో ప్రీస్కూల్ దెబ్బతింటుందని వివరించారు. 42 రోజుల సమ్మె కాలంలో ప్రభుత్వం అంగీకరించిన విధంగా అన్ని యాప్‌లను కలిపి ఒకే యాప్‌గా మార్చాలని, రికార్డు వర్క్ తగ్గించాలని, పిల్లలకు ఫోటోలు తీయాలనే నిబంధన తొలగించి ప్రీస్కూల్‌ను బలోపేతం చేసేందుకు తోడ్పాటు అందించాలని కోరారు. పీడీని కలిసిన వారిలో సంఘ నాయకులు పి.భవానీ, కె.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికలతోనే పంచాయతీల అభివృద్ధి

- గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి
- ఎమ్మెల్యే గొండు శంకర్

ప్రజాశక్తి - శ్రీకాకుళం రూరల్

పక్కా ప్రణాళికలు తయారు చేయడం ద్వారానే పంచాయతీలు అభివృద్ధికి నోచుకుంటాయని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులకు మండల స్థాయి శిక్షణా కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీల నిర్వహణలో ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, కార్యదర్శులు పరస్పర అవగాహన, సమన్వయంతో పనిచేసి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. పారిశుధ్యం, వీధిలైట్ల నిర్వహణ తదితర అంశాలపై మరింత అవగాహన పెంచుకోవాలని సూచించారు. ప్రజావసరాల దృష్ట్యా తప్పనిసరిగా కొన్ని అంశాలపై దృష్టిసారించి పనిచేయాల్సిన బాధ్యత పంచాయతీల పాలకవర్గాలపై ఉందన్నారు. పంచాయతీలో చేయాల్సిన విధులు, బాధ్యతలు, పరిపాలన, అధికారాలు వంటివి తెలుసుకోవాలన్నారు. గత ప్రభుత్వ పాలనలో వార్డు సభ్యులను జీరోలను చేస్తూ వాలంటీర్లను హీరోలను చేశారని విమర్శించారు.

పాలకులు, అధికారులు ఎప్పుడూ సచివాలయ సిబ్బంది, వాలంటీర్ల భజనే చేశారని చెప్పారు. దీనికి ప్రాయశ్చిత్తం వైసిపి అనుభవిస్తోందన్నారు. ప్రజాప్రతినిధులు పోరాడాలని, వచ్చిన అవకాశాన్ని వినియోగించుకొని గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఉపాధి హామీ ద్వారా గ్రామాలను బాగుచేసుకోవాలన్న చిత్తశుద్ధి స్థానిక ప్రజాప్రతినిధుల్లో ఉండాలన్నారు. ఈ మూడున్నరేళ్లు ఎలా గడిచిపోయిందో మరిచిపోయి, రానున్న ఏడాదిన్నర కాలం అభివృద్ధిపైనే దృష్టిసారించాలని సూచించారు. పార్టీకతీతంగా అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానని చెప్పారు. సమావేశంలో ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్

ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న ఎస్‌పి మహేశ్వర రెడ్డి

ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు

ఎస్‌పి కె.వి మహేశ్వర రెడ్డి

శ్రీకాకుళం: ప్రజా ఫిర్యాదులకు ప్రాధాన్యం ఇచ్చి చట్ట పరిధిలో త్వరితగతిన పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఎస్‌పి కె.వి.మహేశ్వర రెడ్డి పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించి వారితో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదుదారుల అర్జీలు, వారి వివరాలు సంబంధిత పోలీసు అధికారులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తక్షణమే తెలియజేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజా ఫిర్యాదులపై అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, నిర్లక్ష్యం వహించకుండా త్వరితగతిన పరిష్కారం చూపాలని ఆదేశించారు. సందర్భంగా ఎస్‌పి స్వయంగా అర్జీదారుల వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఆయా ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను నిర్ణీత సమయంలో జిల్లా పోలీసు కార్యాలయానికి నివేదిక రూపంలో పంపించాలని ఎస్‌పి అధికారులను ఆదేశించారు.

జెడ్‌పి సిఇఒగా శ్రీధర్ రాజు

శ్రీధర్ రాజు, జెడ్‌పి సిఇఒ

శ్రీకాకుళం అర్బన్: జిల్లాపరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారిగా ఎల్.ఎన్.వి శ్రీధర్ రాజు సోమవారం బాధ్యతలు చేపట్టారు. జెడ్‌పి కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన అనంతరం మీకోసం కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన ఇప్పటివరకు విజయనగరం జిల్లా పంచాయతీ అధికారిగా విధులు నిర్వహించారు. ఆయన్ను ప్రభుత్వం ఇటీవల శ్రీకాకుళం జెడ్‌పి సిఇఒగా నియమించింది.

'మీకోసం'కు 129 వినతులు

శ్రీకాకుళం అర్బన్: జిల్లాపరిషత్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక (మీకోసం) కార్యక్రమానికి జిల్లావ్యాప్తంగా 129 వినతులు వచ్చాయి. జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, జిల్లా రెవెన్యూ అధికారి అప్పారావు, డిఆర్‌డిఎ పీడీ కిరణ్ కుమార్‌తో కలిసి కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌కు వినతులు స్వీకరించారు. ఎచ్చెర్ల మండలం ఫరీదుపేట గ్రామ పంచాయతీ సర్పంచ్ చెక్ పవర్‌ను 2022లో అప్పటి కలెక్టర్ రద్దు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారని, అప్పట్నుంచి ఇంతవరకు ఆ ఉత్తర్వులను జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారులు అమలు చేయకుండా సర్పంచ్‌కు అనుకూలంగా వ్యవహరిస్తున్నారంటూ గ్రామానికి చెందిన కొత్తకోట అమ్మినాయుడు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో ఆగ్రహించిన కలెక్టర్ ఉత్తర్వుల అమల్లో జాప్యానికి కారణాలు చెప్పాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇచ్ఛాపురం మండలం తోటూరు - హరిపురం రోడ్డులో ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురవుతుందని, గ్రామ అవసరాలకు ఆ భూమిని వినియోగించేందుకు వీల్లేకుండా ఆక్రమణదారుడు అడ్డుకుంటున్నాడంటూ మంగలక్ష్మి ఫిర్యాదు చేశారు. సంతబొమ్మాళి, వజ్రపుకొత్తూరు, నందిగాం మండలాలను కలిపే పూండీ ప్రధాన రహదారి మరమ్మతులు చేపట్టాలని పలువురు స్థానికులు కలెక్టర్‌ను కోరారు. హిరమండలం మండలం నిర్వాసిత గ్రామాల్లో భూములు, ఇళ్లు కోల్పోయిన కుటుంబాల్లో కొందరికి ఉద్యోగాలు ఇవ్వకుండా ఏళ్ల తరబడి కాళ్లరిగేలా తిప్పుతున్నారని, వంశధార కార్యాలయంలో అనేకమార్లు విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదంటూ కొరాడ శ్రీనివాసరావు ఫిర్యాదు చేశారు. వీటితో పాటు జిల్లావ్యాప్తంగా వ్యక్తిగత, సామాజిక అవసరాలను పరిష్కరించాలని కోరుతూ వినతులు వచ్చాయి.

వినతులను స్వీకరిస్తున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

జిల్లా అధికారులు హాజరు తప్పనిసరి

మీకోసంకు జిల్లా అధికారులు హాజరు తప్పనిసరిగా ఉండాలని జిల్లా అధికారులను ఆదేశించారు. వినతుల స్వీకరణ అనంతరం అధికారులతో మాట్లాడారు. ఇంతవరకు పరిష్కరించని అర్జీలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. పంచాయతీరాజ్, పౌర సరఫరాలు తదితర శాఖల్లో పెండింగ్‌లో ఉన్న అర్జీలపై సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో డిఎంహెచ్‌ఒ బి.మీనాక్షి, డిసిహెచ్ కళ్యాణ్‌బాబు, డ్వామా పీడీ సుధాకర్, వ్యవసాయశాఖ జెడి కె.త్రినాథస్వామి ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పల్లె క్రీడకు ప్రోత్సాహం అందిస్తాం

ఎమ్మెల్యే గౌతు శిరీష

కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శిరీష

వజ్రపుకొత్తూరు: పల్లె క్రీడగా పేరొందిన కబడ్డీకి, క్రీడాకారులకు అన్నివిధాలుగా ప్రోత్సాహం అందిస్తామని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. ఉద్దానం రామకృష్ణాపురంలో జిల్లాస్థాయి కబడ్డీ పోటీలను సోమవారం ఆమె ప్రారంభించారు. మూడు రోజుల పాటు నిర్వహించే ఈ పోటీల్లో జిల్లా నలుమూలల నుంచి 112 జట్లు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా పోటీలు యువతలో ఉత్సాహం నింపుతాయన్నారు. ఉద్దానం ప్రాంతంలో పండగల సమయంలో క్రీడా పోటీల నిర్వహణ అభినందనీయమన్నారు. కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వై.వెంకన్న చౌదరి మాట్లాడుతూ మారుమూల ఉద్దానం రామకృష్ణాపురం నుంచే అంతర్జాతీయ స్థాయిలో అంధుల క్రికెట్ జట్టులో క్రీడాకారుడు ఉండడం గర్వకారణమన్నారు. ఈ పోటీలకు రిఫరీగా ఆర్.అప్పలస్వామి వ్యవహరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి జి.వసంతస్వామి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ దువ్వాడ హేమబాబు చౌదరి, గోవిందపురం పిహెచ్‌సి అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ పుచ్చ ఈశ్వరరావు, సర్పంచ్ చింత హేమారావు, మాజీ సర్పంచ్‌లు చింత నారాయణ, దున్న షణ్ముఖరావు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సిటీగా శ్రీకాకుళం

కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

శ్రీకాకుళం అర్బన్: శ్రీకాకుళం నగరాన్ని స్వచ్ఛ సిటీగా మార్చేందుకు కృషి చేయాలని శ్రీకాకుళం నగరపాలక సంస్థ ప్రత్యేకాధికారి, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మున్సిపల్ అధికారులతో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. నగరపాలక సంస్థ పరిధిలో పారిశుధ్యంలో స్పష్టమైన మార్పు దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలతో ముడిపడి ఉన్న పారిశుధ్య వ్యవస్థపై ప్రత్యేకంగా దృష్టిసారించాలన్నారు. అభివృద్ధి, పరిపాలనలో ప్రాధాన్యతలను ముందుగా గుర్తించాలని చెప్పారు. రాత్రివేళల్లో పారిశుధ్య నిర్వహణ పనులు మరింత మెరుగుపడాలని సూచించారు. ఎఫ్ఆర్ ఎస్ ద్వారా హాజరును మాత్రమే పరిగణనలోనికి తీసుకుంటామని స్పష్టం చేశారు. శానిటేషన్ డ్రైవ్ సరిగ్గా జరగడం లేదనే ఫిర్యాదు ఒక్కటీ రాకూడదని, అలాంటి చోట్ల అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. చెత్తను విచక్షణారహితంగా వేయకూడదని ప్రజలను ఆలోచింపజేయాలన్నారు. పారిశుధ్యం, తాగునీటి సరఫరా, పన్నుల వసూళ్లు, కార్పొరేషన్ ఆదాయ వ్యయాలపై ఆరా తీశారు. చెత్త పేరుకుపోయిన ప్రాంతాలను గుర్తించి డస్ట్‌బిన్‌లు ఏర్పాటు చేయాలని, భవిష్యత్‌లో ఇంటింటి చెత్త సేకరణ పూర్తిగా జరిగేలా 'డస్ట్‌బిన్ ఫ్రీ సిటీ'గా తీర్చిదిద్దేందుకు అధికారులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో శ్రీకాకుళం నగరపాలక సంస్థ కమిషనర్ పి.వి.వి.డి ప్రసాదరావు, మున్సిపల్ ఇంజినీర్ పి.వి గంగాధరరావు, మున్సిపల్ హెల్త్ అధికారి పి.సుధీర్ కుమార్, డిపిఒ ఉమామహేశ్వర రావు, హార్టికల్చర్ ఎడి పి.ప్రసాద్, వై.శివశంకర్, అధికారులు పాల్గొన్నారు.

మద్యం దుకాణాలకు 880 దరఖాస్తులు

శ్రీకాకుళం ప్రతినిధి : మద్యం దుకాణాలకు దరఖాస్తులు వెల్లువెత్తుతున్నాయి. జిల్లాలోని 12 ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో సోమవారం వరకు 880 దరఖాస్తులు వచ్చాయి. శ్రీకాకుళం ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 32 దుకాణాలకు అత్యధికంగా 266 దరఖాస్తులు వచ్చాయి. ఆమదాలవలసలోని 13 షాపులకు 71 దరఖాస్తులు చేరాయి. రణస్థలం స్టేషన్ పరిధిలో 15 దుకాణాలు కేటాయించగా 176 దరఖాస్తులు వచ్చాయి. పొందూరు పది దుకాణాలకు 58 దరఖాస్తులు, నరసన్నపేటలో 12 దుకాణాలకు 35 దరఖాస్తులు చేరాయి. కొత్తూరులో ఏడింటికి 41 దరఖాస్తులు, పాతపట్నంలోని ఎనిమిది దుకాణాలకు కోటబొమ్మాళిలోని 15 దుకాణాలకు చెరో 31 దరఖాస్తులు వచ్చాయి. సోంపేటలో 12 షాపులకు 50, ఇచ్ఛాపురంలోని ఎనిమిది దుకాణాలకు 47 దరఖాస్తులు చేరాయి. టెక్కలిలోని 11 దుకాణాలకు 19 నరసన్నపేట లోని 12 షాపులకు 35 దరఖాస్తులు వచ్చాయి.

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT SRIKAKULAM.
I.A.No: 52/2024 in H.M.O.P.No: 219/2023

Between:
Simhadri (Kuppili) Bhagya Sri ...Petitioner
And:
Kuppili Shanmukha Rao ...Respondent

To,
Kuppili Shanmukha Rao, S/o Late Sankara Rao, Employee, R/a Pedda Korada Street, Hiramandalam, Village & Mandal, Srikakulam District.

Notice to the Respondent:

It is to inform you that the above matter i.e IA52/2024 in HMOP219/2023 on the file of Principal senior civil judge court at srikakulam District is posted to 21-10-2024 for your appearance. you are here by directed to appear before the above court at **10.30 AM., on 21-10-2024** in person or through advocate with out fail other wise the matter will be decided in your absence.

// BY ORDER OF THE COURT //

PALISETTI MURALI KRISHNA
ADVOCATE,
SRIKAKULAM, CELL: 9440371133.

మహారాజశ్రీ ఆమదాలవలస జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో.
EP.No: 26/2024 in OS.No. 118/2017

Between:
Jami Mohan rao ---Decree holder
And:
Gangi Lakshmi ---Judgment debtor

To,
Gangi Lakshmi, W/o Srinivasa rao, Milk Business, D.No: 9-3-164, Amma Nagar, Mettakkivalasa, Amadalavalasa Municipality, Srikakulam. District.

ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా, మీ యొక్క హాజరు నిమిత్తం పై అమలు పిటిషన్ పై కోర్టులో **తే01-11-2024దికి వాయిదా** అయి ఉన్నది. ఆరోజు మీరు స్వయంగా కానీ, న్యాయవాది గారి ద్వారా కానీ పై కోర్టు వారి ఎదుట **ఉదయం గం॥ 10:30ని॥లకు** హాజరుకావలసియున్నది. లేని ఎడల మీ పరోక్షమునందు తీర్మానించడమగునని ఇందుమూలంగా మీకు తెలియజేయడమైనది.

// పై కోర్టు ఉత్తర్వుల ప్రకారం //

సాధు ధనుంజయరావు
న్యాయవాది,
ఆమదాలవలస, శ్రీకాకుళం,
సెల్: 9848521538.

జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శిరీష

ఆర్‌టిసి సేవలను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి- పలాస

ఆర్‌టిసి సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. స్థానిక ఆర్‌టిసి కాంప్లెక్స్ వద్ద నూతనంగా పలాస నుంచి విజయవాడకు ఆర్‌టిసి బస్సును సోమవారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోజూ సాయంత్రం 6.30 గంటలకు పలాస నుంచి విజయవాడకు బస్సు అందుబాటులో ఉంటుందన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో పలాస నుంచి నూతన బస్సు సర్వీస్‌ను రాష్ట్ర రాజధాని విజయవాడకు నడపడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం డిపో ఆవరణంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పి.విఠల్‌రావు, గురిటి సూర్యనారాయణ, బి.నాగరాజు, కొరికాన శంకర్, డొక్కరి శంకర్, జోగ మల్లి, ఎం.శ్రీను, ఆత్మారావు, డి.శంకర్, డిపో మేనేజర్ రోణంకి సీతారాం నాయుడు, అసిస్టెంట్ మేనేజర్ పినకాన సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న వైసిపి నాయకులు

పింఛన్లు మంజూరు చేయాలి

ప్రజాశక్తి- పలాస

పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ, 19వ వార్డు, సూదికొండకి చెందిన నిరుపేద వితంతు మహిళలకు ఎన్‌టిఆర్ భరోసా పింఛను మంజూరు చేయాలని కౌన్సిలర్ శిష్టు గోపి కోరారు. ఈ మేరకు ఆర్‌డిఒ సుదర్శన్‌దొరను సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జనవరి నెలలో ఆన్‌లైన్ చేసి తరువాత గత ప్రభుత్వం హయాంలో ఇందులో కొంతమంది పింఛన్లు మంజూరయ్యాయని తెలిపారు. ఎలక్షన్ కోడ్ కారణంగా అధికారులు లబ్ధిదారులకు పంపిణీ నిలిపివేశారని అన్నారు. అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఇప్పటివరకు ఒక్క కొత్త పింఛను మంజూరు చేయలేదని వివరించారుర. కార్యక్రమంలో వైసిపి నాయకులు బగాది సింహాచలం, దుమ్ము రాజు, పైల అమ్మాయమ్మ, దంతగిరి రాజేశ్వరి, దండాసి వాణి, పల్లెటి నారాయణమ్మ, జోగి లక్ష్మమ్మ, పాలవలస జ్యోతి పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభ

హారిక

తేజస్విని

నరసన్నపేట: స్థానిక పద్మావతి జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని బెవర హారిక జాతీయస్థాయి అథ్లెటిక్స పోటీలకు ఎంపికైందని డైరెక్టర్ సిహెచ్. దుర్గాప్రసాద్ సోమవారం తెలిపారు. రాజమహేంద్రవరంలో జరుగుతున్న 37వ రాష్ట్ర అంతర్ జిల్లా అథ్లెటిక్స్ పోటీల్లో రన్నింగ్ విభాగంలో రపథమస్థానంలో నిలిచి బంగారు పతకం, లాంగ్‌జంప్ విభాగంలో ద్వితీయస్థానంలో నిలిచి వెండి పతకం సాధించిందని అన్నారు. ఇంతటి ప్రతిభ కనబరిచిన హారికను కళాశాల ప్రిన్సిపాల్ ఇ.ఎం.నాయుడు, అడకమిక్ ఇన్‌ఛార్జి ముకల్ల శ్రీనివాస్, ఎఒ మెండ మోహన్‌దాస్, అధ్యాపకులు అభినందించారు.

ఆమదాలవలస: రాజమండ్రి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పరుగు పందెంలో మండలంలోని నిమ్మతొర్లాడకు చెందిన పనస తేజస్విని ప్రథమస్థానం సాధించింది. నిమ్మతొర్లాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 14 ఏళ్ల ఈ బాలిక అండర్-18 ఏజ్ గ్రూపులో వెయ్యి మీటర్ల రాష్ట్రస్థాయి రన్నింగ్‌లో సౌత్‌జోన్ స్థాయిలో మొదటి స్థానం సాధించింది. తేజస్విని సాధించిన ఘనతకు పాఠశాల హెచ్‌ఎం తులసి భాయి, పీడీ తవిటమ్మ, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ విజేతకు అభినందనలు తెలిపారు.

ఎస్‌జిఎఫ్ చేయూత

సోంపేట: మండలంలోని మండపల్లికి చెందిన డిక్కల హనీష్ కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడు. ఇప్పటికే వారి తల్లిదండ్రులు పెద్ద మొత్తంలో డబ్బులు ఖర్చు చేశారు. ఇంకా, చికిత్స కోసం సుమారు రూ.25 లక్షల వరకు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. నిరుపేద కుటుంబం కావడంతో దాతల సహాయం కోసం ఎదురు చూస్తున్నారు. విషయం తెలుసుకున్న ఎస్‌జిఎఫ్ సంస్థ సభ్యులు బి.చరణ్, అతని కలిసి రూ.72,412 విరాళాలు సేకరించారు. దీనిని బాలుడు తల్లిదండ్రులకు సోమవారం అందజేశారు. దాతలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకొచ్చి చిన్నారిని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

రేపు ప్రజా దర్బార్

మెళియాపుట్టి: స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఈ నెల 9న ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామని తహశీల్దార్ బడే పాపారావు, ఎంపిడిఒ నరసింహ ప్రసాద్ పండా తెలిపారు. ఈ మేరకు కార్యాలయం వద్ద సోమవారం విలేకరులతో మాట్లాడారు. ఈ దర్బార్‌కు ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పాల్గొంటారని అన్నారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రజల నుంచి వినతులను స్వీకరిస్తారని చెప్పారు. మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండలస్థాయి అధికారులందరూ పాల్గొవాలని సూచించారు. కార్యక్రమంలో టిడిపి మండల మాజీ అధ్యక్షులు అనుపాన రాజశేఖర్‌రెడ్డి, మండల సోషల్ మీడియా కన్వీనర్ ఒట్టుకోల చక్రి పాల్గొన్నారు.

హర్షవల్లి లయన్స్ క్లబ్‌కు పలు అవార్డులు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

నగరంలో విశిష్ట సేవలందిస్తున్న హర్షవల్లి లయన్స్ క్లబ్‌కు విశాఖపట్నం గ్రీన్‌పార్క్ హోటల్‌లో జరిగిన 316 ఏ లయన్స్ ఇంటర్నేషనల్ అవార్డ్స్ వేడుకల్లో ఏడు అవార్డులు దక్కాయి. లయన్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ డాక్టర్ ఎ.గోపాలరావు చేతుల మీదుగా వాటిని అందజేశారు. హర్షవల్లి లయన్స్ క్లబ్ పూర్వ అధ్యక్షులు, జోన్ చైర్మన్ కరణం శోభారాణికి రెండు అవార్డులు, ప్రస్తుత అధ్యక్షుడు వావిలపల్లి జగన్నాథ నాయుడు, విద్యా సంక్షేమ చైర్మన్ హారికా ప్రసాద్, ప్రివెంటివ్ మెడిసిన్ విభాగ జిల్లా చైర్మన్ డాక్టర్ చింతాడ కృష్ణ మోహన్, కోశాధికారి తర్లాడ అప్పలనాయుడులకు అవార్డులు లభించాయి.

చెరువును తలపిస్తున్న రహదారులు

బూర్జ: మండలంలోని పలు రహదారులు చెరువులను తలపిస్తున్నాయి. కొండల నుంచి జాలువారే నీరు పొలాల్లోకి వెళ్తూ పంట పొలాలకు సాగునీరు అందుతుండేది. అయితే ఇటీవల సరుబుజ్జిలికి వెళ్లే రహదారి పక్కన రియల్‌ఎస్టేట్‌లు ఏర్పడడంతో మదనాపురం, సోమదాలవలస గ్రామాల వద్ద పొలాలకు వెళ్తున్న నీరుకు అడ్డుకట్ట వేయడంతో నీరంతా రహదారిపై చేరడంతో చెరువుల్లా మారుతున్నాయి. దీంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే పలు ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి కొండల నుంచి జాలువారే నీటిని రహదారి పైకి రాకుండా పొలాలకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామస్తులు కోరుతున్నారు.

రహదారిపై ప్రవహిస్తున్న నీరు

గ్రామాల అభివృద్ధికి శిక్షణలు దోహదం

పొందూరు : మాట్లాడుతున్న ఎంపిపి ఉషారాణి

ప్రజాశక్తి- పొందూరు

గ్రామ పంచాయతీల పరిపాలనపై ప్రభుత్వం అందిస్తున్న శిక్షణా తరగతులు పంచాయతీల అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని ఎంపిపి కిల్లి ఉషారాణి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపిడిఒ మీసాల మన్మథరావు అధ్యక్షతన ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులకు శిక్షణా తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులకు అందజేస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి పి.సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

లావేరు: గ్రామాల్లో సమస్యలు పరిష్కారానికి వార్డు మెంబర్లు, ఉప సర్పంచ్‌లు భాగస్వామ్యం కావాలని ఇఒపిఆర్‌డి వి.విశ్వేశ్వరరావు అన్నారు. ఎంపిడిఒ కార్యాలయం ఆవరణ వార్డు మెంబర్లకు, ఉపసర్పంచ్‌లకు రెండురోజులు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీ విధులు, సమస్యల పరిష్కారంపై కో-ఆర్డినేటర్ వివరించారు. కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి రొక్కం బాలకృష్ణ, ఉపసర్పంచ్‌లు, వార్డుమెంబర్లు, కార్యదర్శులు ఉన్నారు.

పలాస : పంచాయతీ నిర్వహణపై దృష్టి పెట్టాలని పలాస డివిజనల్ పంచాయతీ అధికారి ఐ.వి.రమణ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఉప సర్పంచ్‌లకు, వార్డు సభ్యులకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపిడిఒ వసంత కుమార్, మండల పంచాయతీ విస్తీర్ణాధికారి మెట్ట వైకుంఠరావు పాల్గొన్నారు.

మెళియాపుట్టి : పక్కా ప్రణాళికలు తయారు చేయడం ద్వారానే పంచాయతీలు అభివృద్ధి చెందుతాయని ఎంపిపి ప్రతినిధి బి.ఉదయ్‌కుమార్, ఎంపిడిఒ నరసింహ ప్రసాద్ పండా అన్నారు. స్థానిక ఎన్‌ఆర్‌ఇజిఎస్ కార్యాలయంలో ఉప సర్పంచ్‌లకు, వార్డు సభ్యులకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి రామకృష్ణ, ఎఒ రాజేశ్వరి, కార్యద్శులు అప్పారావు, శివాజీ, ఢిల్లీరావు, మోహనరావు పాల్గొన్నారు.

మందస : మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి డొక్కరి దానయ్య అధ్యక్షతన సర్పంచ్‌లకు, వైస్ సర్పంచ్‌లకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఎఒ విశ్వేశ్వరరావు, ఇఒపిఆర్‌డి ఇన్‌ఛార్జి జయప్రకాష్ పాల్గొన్నారు.

లావేరు : మాట్లాడుతున్న ఇఒపిఆర్‌డి విశ్వేశ్వరరావు

కవిటి : ఉప సర్పంచ్‌లు, వార్డు మెంబర్లకు తమ తమ పంచాయతీలపై తప్పనిసరిగా అవగాహన ఉండాలని ఎంపిడిఒ శ్రీనివాస్‌రెడ్డి ఇఒపిఆర్‌డి శివాజీ పాణిగ్రహి సూచించారు. ఎంపిడిఒ కార్యాలయంలో వారికి శిక్షణ ఇచ్చారు.

కోటబొమ్మాళి: పంచాయతీల అభివృద్ధిపై ప్రజాప్రతినిధులకు అవగాహన ఉండాలని ఎంపిపి రోణంకి ఉమామహేశ్వరరావు, ఎంపిడిఒ కుప్పిలి ఫణీంద్రకుమార్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఉపసర్పంచ్‌లకు, వార్డు మెంబర్లుకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి జన్ని ఆనందరావు, ఉపాధి హామీ ఎపిఒ జి.హరిప్రసాద్, కార్యాలయ సూపరింటెండెంట్ మంగరాణి పాల్గొన్నారు.

ఇన్‌ఛార్జి ఆర్‌డిఒ సుదర్శన్‌దొర

పలాస : పలాస ఇన్‌ఛార్జి ఆర్‌డిఒగా సుదర్శన్‌దొర సోమవారం ఉద్యోగ బాధ్యతలను స్వీకరించారు. ఆర్‌డిఒగా వి.స్వామినాయుడును నియమిస్తూ... ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన విధుల్లో చేరకపోవడంతో ఇన్‌ఛార్జి ఆర్‌డిఒగా సుదర్శన్‌దొరను ప్రభుత్వం నియమించింది. గతంలో పనిచేసిన ఆర్‌డిఒ భరత్ నాయక్ కర్నూలు జిల్లా పత్తికొండ ఆర్‌డిఒగా బదిలీ అయ్యారు. సుదర్శన్‌దొరను రెవెన్యూ అధికారులు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. కార్యక్రమంలో పైల వెంకటేశ్వరరావు, గిరి, సంతోష్, సరేష్ పాల్గొన్నారు.

పారిశుధ్య నిర్వహణపై దృష్టి

ప్రజాశక్తి- పలాస

పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పారిశుధ్యం నిర్వహణపై ప్రత్యేక దృష్టిసారిస్తున్నామని కమిషనర్ ఎన్.రామారావు అన్నారు. మున్సిపాలిటీలో కార్మికులు చేపడుతున్న పారిశుధ్య పనులను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపాలిటీలో పూర్తిస్థాయిలో పారిశుధ్య పనులు చేయాలన్నారు. ఎక్కడైనా చెత్తా, చెదారం ఉన్నట్లు చూస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజల నుంచి పారిశుధ్యంపై ఫిర్యాదులు రాకుండా పనులు చేపట్టాలన్నారు.

సన్మానిస్తున్న సభ్యులు

విశ్రాంత సైనికులకు సన్మానం

ప్రజాశక్తి- పాతపట్నం

ఆర్మీలో పనిచేసిన సైనికుడు కుటుంబాలకు దూరంగా ఉంటూ ఈ దేశ పౌరాల ప్రాణ రక్షణకు తన ప్రాణాలను లెక్క చేయకుండా జీవితాలను పణంగా పనిచేస్తున్నారని అజాద్ యూత్ అసోసియేషన్ సభ్యుడు శంకర్ అన్నారు. మండలంలోని సీదికి చెందిన భారత ఆర్మీలో సుభేదార్ లాల్ కిరణ్, రావాడ శ్యాంసుందర్, బొజ్జ శంకర్ ఇటీవల ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా స్వగ్రామంలో అజాద్ యూత్ అసోసియేషన్, సుబేదార్ మేజర్ చిన్నల పాపారావు అధ్యక్షతన విశ్రాంత సైనికులకు సోమవారం దుశ్శాలువ కప్పి సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షుడు రామారావు, గ్రామస్తులు పాల్గొన్నారు..

మృతుని కుటుంబానికి పరామర్శ

సంతబొమ్మాళి: సంతబొమ్మాళికి వైసిపి నాయకులు వెలమల తిరుపతిరావు మాతృమూర్తి ఆదిలక్ష్మి ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న జెడ్‌పిటిసి పాల వసంతరెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ కెల్లి జగన్నాయకులు, వైసిపి నాయకులు మార్పు నాగభూషణరావు, సంతబొమ్మాళి పంచాయతీకి చెందిన కొన్న శ్రీరాములు, అట్టాడ మోహనరావు, పప్పు అప్పన్న, వాదాల దుర్గారావు, గున్న దినేష్, కర్రి లక్ష్మణరావులు పరామర్శించి సంతాపాన్ని తెలియజేశారు.

దొంగల బెడద నుంచి కాపాడాలి

పలాస: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీలో దొంగలు, కుక్కలు బెడద విపరీతంగా ఉందని, వీధి దీపాలు వెలగక పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు బమ్మిడి సంతోష్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. పలాస మున్సిపల్ కార్యాలయంలో దొంగలు, వీధి దీపాలు, కుక్కలు, దొంగల నుంచి ఎదుర్కొంటున్న సమస్యలపై సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపాలిటీలో విపరీతంగా కుక్కలు పెరిగి పోయాయని, అటువైపు వెళ్తున్న పాదచారు లపై పగటిపూటే దాడికి గురిచేస్తున్నాయన్నారు. వీధి దీపాలు వెలిగక పోవడంతో ప్రజలు ఇబ్బందులు పడు తున్నారని పేర్కొన్నారు. కుక్కలకు వ్యాక్సిన్ వేయాలని కోరారు.

గ్రంథాలయంలో దసరా పద్యాలు

లావేరు: స్థానిక శాఖా గ్రంథాలయంలో సోమవారం విద్యార్థులకు దసరా పద్యాల విశిష్టతను గ్రంథాలయాధికారి మురపాక శ్రీనివాసరావు తెలియజేశారు. ఐదు దశాబ్దాల క్రితం విద్యార్థులచే దసరా పద్యాలు వల్లి వేయించేవారు. దసరా సెలవుల్లో విద్యార్థుల ఇళ్లకు వెళ్లి రంగురంగుల బాణాలతో దసరా పద్యాలు వల్లి వేసేవారు. ప్రస్తుత పరిస్థితిలో విద్యార్థులు సెల్‌ఫోన్‌కు పరిమితం కావడంతో దసరా పద్యాలు కాలగమనంలో కలిసిపోయాయి. గ్రంథాలయంలో దసరా పద్యాలను విద్యార్థులతో వల్లి వేయించారు. అనంతరం లావేరు గ్రంథాలయంలో చదువుకుని ఉన్నత స్థాయి ఉద్యోగానికి ఎదిగిన కిషోర్‌కుమార్ విద్యార్థులకు పలకలు, పుస్తకాలు, పెన్నులు వితరణ చేశారు. సహాయకులు టి.వీరభద్రుడు, విద్యార్థులు, పాఠకులు ఉన్నారు.

ఈ-వేమనకు శ్రీశ్రీ కళావేదిక ఆహ్వానం

రణస్థలం: స్థానిక ఆదర్శ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న వేమన కవితామయం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రముఖ కవి, రచయిత మహ్మద్ రఫీ (ఈవేమన)ను ఇటీవలే శ్రీశ్రీ కళావేదిక ఉత్తరాంధ్ర అధ్యక్షునిగా నియామకమై జాతీయ పురస్కారం పొందిన విషయం తెలిసిందే. నిరాటకంగా కార్యక్రమాల నిర్వహించుటలో 26 ప్రపంచ రికార్డులను సాధించి, ఐఎస్ఒ గుర్తింపు పొందిన శ్రీశ్రీ కళావేదిక 140వ కార్యక్రమం ప్రపంచ సాహితీ కళా జాతరకు కూడా ఈవేమనకు ఆహ్వానం అందింది. ఈ కార్యక్రమం పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో బుద్దాల కన్వెన్షన్ హాల్‌లో అక్టోబరు 19, 20 తేదీల్లో జరగనున్నట్లు ఈ వేమన సోమవారం తెలిపారు. పేర్లు నమోదు చేసుకున్న కవులు, కళాకారులు తప్పక హాజరుకావాలన్నారు.

కార్మికుల సమస్యలపై చర్చలు

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

మండలంలోని రావివలసలో మెట్రోకో ఎల్లాయిస్ కంపెనీ కార్మికులకు చెల్లించాల్సిన జీతాలు, సమస్యలపై అసిస్టెంట్ లేబర్ కమిషనర్ రాధాకుమారి నాయకులతో సోమవారం చర్చించారు. 2023 మే నెల నుంచి జీతాలు చెల్లించలేదని కార్మిక సంఘ నాయకులు, పిట్టా గంగయ్య, పి.ఎం.డి.బోసు, కొంకి భుజంగరావు, పి.సీతారాం, సిఐటియు నాయకులు నంబూరు షణ్ముఖరావులు ఇటీవల కలెక్టర్ ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు లేబర్ కమిషనర్ కార్యాలయంలో నాయకులతో విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సర్వీసు బెనిఫిట్స్ పూర్తిస్థాయిలో చెల్లించకుండా కంపెనీ దివాలా తీసినట్లుగా చూపి కార్మికులను మోసం చేశారని గంగయ్య వివరించారు. పాతయాజమాన్యం ఐపి పెట్టి, లిక్విడేటర్ నియమించారన్నారు. కంపెనీ ఆస్తులను కొద్దిమేరకు చూపి కార్మికులకు చెల్లించాల్సిన పూర్తిస్థాయి బెనిఫిట్స్ చెల్లించలేదన్నారు. తరువాత ఈ ఫ్యాక్టరీ కొనుగోలు చేసిన యాజమాన్యమూ కార్మికులకు వాస్తవాలు చెప్పలేదన్నారు. రెగ్యులర్ కార్మికులను బలవంతంగా రాజీనామా చేయమని చెప్పి రోజు కూలీలుగా కొద్ది నెలలు నడిపి పరిశ్రమను మూసివేశారన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ యాజమాన్యంతో మాట్లాడి కార్మిక సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీనిచ్చారు.



విచారణ చేపడుతున్న రాధాకుమారి

రవికుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు తగవు

మాట్లాడుతున్న విద్యాసాగర్

ప్రజాశక్తి- ఆమదాలవలస

ఎమ్మెల్యే కూన రవికుమార్‌పై లేనిపోని ఆరోపణలు, అనుచిత వ్యాఖ్యలు తగవని రాష్ట్ర టిడిపి న్యాయ విభాగ కార్యదర్శి తమ్మినేని విద్యాసాగర్ అన్నారు. సోమవారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ వైసిపి నాయకుడు చింతాడ రవికుమార్ నియోజకవర్గంలో ఇసుక, మద్యం మాఫియాలను ఎమ్మెల్యే రవికుమార్ పెంచి పోషిస్తున్నాడని అబద్ధపు ప్రచారం చేయడం వైసిపి నాయకుడికే చెందిందన్నారు. గత వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు వెన్నెలవలస వద్ద 100 ఎకరాల భూమి, పంచాయతీరాజ్ కార్యాలయం వద్ద పార్టీ కార్యాలయానికి స్థలం, విశాఖపట్టణంలో ప్రభుత్వ భూమి కాజేశారంటూ పోర్జరీ డాక్యుమెంట్లుతో లేనిపోని ఆరోపణలు చేసి చివరకు నిరూపించ లేకపోయారని ఎద్దేవా చేశారు. లిక్కర్, ఇసుక మాఫియా వైసిపి నాయకులకే చెందుతుందన్నారు. విజయసాయి రెడ్డి అల్లుడు లిక్కర్ మాఫియాలో అడ్డంగా దొరికపోవడం అందరికీ తెలిసిందేనని, మరికొన్ని పెద్ద తలకాయలు బయటకు వస్తాయని అందరూ జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. మద్యం, ఇసుక టెండర్లు ఇంకా పూర్తికాకుండానే లేనిపోని ఆరోపణలు చేయడం ఆయన చేతకానితనానికి నిదర్శనమన్నారు. ఎమ్మెల్యే రవికుమార్‌ను చూసి భయపడుతూ ఇటువంటి లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి నాయకుడు చింతాడ రవికుమార్ తన ఉనికి కోసం వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పదవి కోసమే ఈ లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. జెసి పవర్ వెంచర్స్ పేరిట ఇసుక దోపిడీ చేసిన ఘనత వైసిపికి, జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఎమ్మెల్యే రవికుమార్‌పై లేనిపోని ఆరోపణలు చేయడం ప్రజలందరూ గమనిస్తున్నారన్నారు. ఇప్పటికైనా వైసిపి నాయకుడు చింతాడ రవికుమార్ ప్రజా సమస్యలపై పోరాడితే ప్రజలు హర్షిస్తారని ఇటువంటి లేనిపోని తప్పుడు ఆరోపణలు చేస్తే బంగపాటు తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు బి.వి.రమణమూర్తి, గుడ్ల దుర్గాప్రసాద్, తంగి గురయ్య, షేక్‌మాలిక్ తదితరులున్నారు.

క్లబ్ సేవలు మరింత విస్తరించాలి

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

నడక ద్వారా ప్రతిమనిషి ఆరోగ్యంగా ఉండవచ్చునని వాకర్స్ ఇంటర్నేషనల్-102 జిల్లా గవర్నర్ జె.నారాయణస్వామి అన్నారు. వాకర్స్ క్లబ్‌ను విస్తరించి మరింత మంది ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు వాకర్స్ క్లబ్ సభ్యులు కృషి చేయాలన్నారు. మహాత్మాగాంధీ మందిరం, స్వాతంత్ర్య సమరయోధుల స్మృతి వనంలో నిర్వహించిన వాకర్స్-102 గవర్నర్స్ మూడో క్యాబినెట్ సమావేశానికి ఆయన హాజరయ్యారు. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో వాకర్స్ క్లబ్ విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేపడు తున్నాయన్నారు. ఈ నెల 27న పార్వతీపురంలో జరగనున్న వాకర్స్ కాన్ఫరెన్స్‌ను విజయవంతం చేయాలని కోరారు. వాకర్స్ పూర్వ అధ్యక్షుడు కర్రోతు సత్యం మాట్లాడుతూ సమాజానికి ఉపకరించే ప్రతి కార్యక్రమంలోనూ వాకర్స్ చురుకైన పాత్ర పోషించాలన్నారు. రాజధానిలో వరద బాధితులకు మారుతీ వాకర్స్ క్లబ్ ప్రతినిధులు రూ.75 వేలు ఆర్థిక సహాయం చేయడం అభినందనీయమన్నారు. ఎలక్ట్ గవర్నర్ కొంక్యాన మురళీధర్ మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలను మరింతగా విస్తరించేందుకు ప్రణాళిక రూపొందించామని, సీనియర్ల సూచనలు మేరకు మరిన్ని కార్యక్రమాలు చేపడతామన్నారు. గజిల్స్ గాయకుడు మంతిన వాసుదేవాచారి గజిల్స్ వినిపించారు. గగనంలో నా తార పుస్తకాలను రాజు వాకర్స్‌కు అందజేశారు. ఎపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కొంక్యాన వేణుగోపాల్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పూర్వ గవర్నర్లు జి.ఇందిరా ప్రసాద్, పి.జి.గుప్తా, కూన వెంకట రమణమూర్తి, వాకర్స్ 102 ప్రతినిధులు ఏరియా కో-ఆర్డినేటర్ జి.కృష్ణంరాజు, ఎస్.ఎస్.ఎస్.వి.ఆర్.ఎం. రాజు, కె.ఎర్రునాయుడు, ప్రొఫెసర్ కామరాజు, ఎస్.జోగినాయుడు పాల్గొన్నారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న నారాయణస్వామి

మాట్లాడుతున్న ప్రసాద్

నిత్యావసర ధరలను నియంత్రించాలి

ప్రజాశక్తి- కొత్తూరు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ధరలను అదుపు చేయాలి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సిర్ల ప్రసాద్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సోమవారం విలేకరులతో మాట్లాడారు. పెరుగుతున్న పెట్రోల్, డీజిల్, కూరగాయలు, నిత్యవసర ధరలో ప్రజలు అవస్థలు పడుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల లాభాల కోసం దేశ ప్రజలపై ధరల భారాలను వేస్తూ... ప్రజలను ఇబ్బందుల పాల్జేస్తున్నారని విమర్శించారు. ధరలను అదుపు చేయడంలో విఫలమయ్యాయని అన్నారు. ధరలు నియంత్రణ, ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజానీకాన్ని సమీకరించి ఐక్య పోరాటాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో. సిపిఎం నాయకులు నిమ్మక అప్పన్న, మోహనరావు, దుర్గారావు, గణపతి, తెల్లన్న పాల్గొన్నారు.

ఆకట్టుకున్న శాస్త్రీయ సంగీత కచేరీ

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

ఇచ్ఛాపురం స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో సాంస్కృతిక వేదికపై దసరా దేవీశరన్నవరాత్రులు ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి మహతి సాంస్కృతిక కళాసేవ సంస్థ ఆధ్వర్యాన అంతర్జాతీయ కళాకారులు బెంగుళూరు వాస్తవ్యులు పట్టాభి రామ పండిట్ తనదైన శైలిలో గాత్ర విన్యాసానికి శ్రోతులను, ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. వాతాపి గణపతిం భజే అంటూ మొదలు పెట్టి ఎందరో మహానుభావులు, త్యాగరాజు స్వామి, ముత్తు స్వామి, పురందరదాస్, దేవిస్తోత్రాలు గానం చేసి అందరినీ మైమరిపింపచేశారు. వయోలిన్ సహకారం ఆమదాలవలస ఉపవానిపేట వాస్తవ్యులు, ఆల్ ఇండియా రేడియో ఎ-గ్రేడ్ కళాకారులు బ్రహ్మశ్రీ మావుడురు సత్య నారాయణశర్మ, మృదంగ సహకారం అదే గ్రామానికి చెందిన ఆల్ ఇండియా రేడియో విశాఖపట్నం ఎ-గ్రేడ్ ఆర్టిస్ట్ బ్రహ్మశ్రీ మావుడూరు సూర్యప్రసాద్‌శర్మ, కంజీర్ సహకారం కవిటి మండలం చండీపుట్టుక వాస్తవ్యులు గొణప లక్ష్మణమూర్తి, ఘట్టం సహకారం చలపరాయి వినోద్‌కుమార్ సహకారం అందించారు. అనంతరం కళాకారులను సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎంపిపి బొర పుష్ప, డిసిసిబి మాజీ అధ్యక్షులు నర్తు నరేంద్ర యాదవ్, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి దాసరి రాసు, ఇచ్ఛాపురం, కంచిలి, సోంపేట కళాకారులు పాల్గొన్నారు.

కచేరీ చేస్తున్న రామ్ పండిట్

బిలాయిలో బైపల్లి యువకుడు మృతి

రమేష్ (ఫైల్)

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

మండలంలోని బైపల్లికి చెందిన యువకుడు జోగి రమేష్ (28) ఛత్తీసఘడ్ రాష్ట్రం బిలాయిలోని చంద్రపూర్‌లో మృతి చెందారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మృతుడు ఉద్యోగ రీత్యా హైదరాబాద్‌లో ఉంటున్నాడు. శనివారం వ్యక్తిగత పనుల నిమిత్తం బిలాయి వెళ్లారు. శరన్నవరాత్రులు సందర్భంగా ఆదివారం ఉదయం చంద్రపూర్ దగ్గరలో ఉన్న చంద్రహస్ దర్శనాకి వెళ్లాడు. నదిలో స్నానానికి దిగాడు. అలా స్నానానికి దిగిన రమేష్ హఠాత్తుగా కనిపించలేదు. ఎంత సేపటికీ నది నుంచి బయటకు రాకపోవడంతో కుటుంబ సభ్యులు స్థానిక పోలీసులు సమాచారం అందించారు. అధికారం యంత్రాంగం గాలింపు చర్యలు చేపట్టడంతో సోమవారం ఉదయం శవమై మృతదేమం లభ్యమైంది. దీంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. మృతుడికి తల్లిదండ్రులు జయలక్ష్మి, ఆదినారాయణ ఉన్నారు. అందివచ్చిన ఏకైక కుమారుడు మృతితో తల్లి దండ్రులకు పుత్రశోకం కలిగింది. మృతి వార్త తెలియడంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

అభివృద్ధి పనులకు నిధుల మంజూరు

ప్రజాశక్తి- ఆమదాలవలస

నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో అభివృద్ధి పనులకు నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే కూన రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గంలోని ఆమదాలవలస, సరుబుజ్జిలి, పొందూరు, బూర్జ మండలాల్లో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో గ్రామాల్లో సిసి కాలువలు నిర్మించుటకు రూ.3243.90 కోట్లు నిధులు ప్రభుత్వం మంజూరు చేసినట్లు తెలిపారు. ఆమదాలవలస మండలంలో 96 పనులకు రూ.883.04 లక్షలు, పొందూరు మండలంలో 81 పనులకు రూ.1449.00 కోట్లు, సరుబుజ్జిలి మండలంలో 60 పనులకు రూ.376.45 లక్షలు, అలాగే బూర్జ మండలంలో 70 పనులకు రూ.535.90 లక్షలు నిధులు మంజూరైనట్లు తెలిపారు. ఈ నిధులు మంజూరుకు సహకరించిన సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌కు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు.

రేపు టెక్కలి మండల సమావేశం

టెక్కలి రూరల్ : ఈ నెల 9న టెక్కలి మండల సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ చింతాడ లక్ష్మీబాయి ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి ఆట్ల సరోజినమ్మ అధ్యక్షతన సమావేశం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. విధిగా ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, పూర్తి సమాచారంతో మండల అధికారులు వాళ్ల ప్రగతి నివేదికను పూర్తి వివరాలతో రావాలన్నారు.

బాబూరావుకు సన్మానం

పాతపట్నం : ఎపి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు పాతపట్నంలో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు, టిడిపి జిల్లా అధ్యక్షుడు కలమట వెంకటరమణ సోమవారం దుశ్శాలువ కప్పి సన్మానించారు. కార్యక్రమంలో సాసుమాన చంద్రమౌళి, జగదీష్ పండా పాల్గొన్నారు.

తహశీల్దార్‌గా కళ్యాణ్ చక్రవర్తి

పలాస పలాస తహశీల్దార్‌గా కళ్యాణ చక్రవర్తి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న తహశీల్దార్ బి.సత్యంకు విజయనగరం జిల్లా సంతకవిటికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో సంతకవిటిలో పనిచేస్తున్న కళ్యాణ్ చక్రవర్తి పలాస తహశీల్దార్‌గా బదిలీపై వచ్చారు. ఆయనకు ఎంఇఒ శ్రీనివాసరావు, కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛాలను అందజేసి స్వాగతం పలికారు.

'తెప్పల'కు ప్రశంసాపత్రం

పలాస: విశాఖపట్నం గ్రీన్ పార్కు హోటల్‌లో అంతర్జాతీయ లయన్స్ సేవాసంస్థ వార్షిక అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమం సోమవారం నిర్వహించారు. లయన్స్‌క్లబ్ జిల్లా చైర్మన్, పలాస -కాశీబుగ్గ కో-ఆర్డినేటర్, డాక్టర్ తెప్పల కృష్ణమూర్తికి ప్రశంసాపత్రాన్ని అందజేశారు. కృష్ణమూర్తికి లయన్స్ క్లబ్ అధ్యక్షులు హనుమంతు ఎండు దొర, లయన్స్ క్లబ్ సభ్యులు సాహితీ మిత్రులు అభినందనలు తెలిపారు.

లయన్స్ క్లబ్ సెంట్రల్‌కు అవార్డు

శ్రీకాకుళం అర్బన్: లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ 2023 – 24లో అందించిన సేవలకుగాను ఎక్సలెన్స్ అవార్డులను దక్కించుకున్నారు. విశాఖలో జరిగిన లయన్స్ క్లబ్ క్యాబినెట్‌లో గవర్నర్ చేతులమీదుగా అందుకున్నారు. ఉత్తమ సేవలకు పూర్వపు అధ్యక్షులు పొన్నాడ రవి కుమార్, మెంటర్ నటుకుల మోహన్, జోన్ చైర్మన్ బాడాన దేవభూషన్‌లకు ఐదు అవార్డులు లభించాయి. వాటితో పాటు మరో మూడు అవార్డులను దక్కించుకున్నట్టు క్లబ్ సభ్యులు తెలిపారు.

మద్యం దుకాణాలకు 13 దరఖాస్తులు

టెక్కలి రూరల్: టెక్కలి సర్కిల్ పరిధిలో టెక్కలి, నందిగాం, మెళియాపుట్టి మండల సంబంధించి 11 షాపులకు గాను 13 దరఖాస్తులు అందినట్లు సిఐ షేక్ మీర సాహిబ్ ఒక ప్రకటనలో తెలిపారు. టెక్కలిలో ఏడు షాపులకు నాలుగు, నందిగాంలో రెండు షాపులకు ఏడు దరఖాస్తులు వచ్చాయన్నారు. ఈ 9న సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

వాహనదారులకు అవగాహన

మందస: వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువపత్రాలు తప్పనిసరిగా ఉంచాలని ఎస్ఐ ఖాదరు బాష సూచించారు. మండలంలోని హరిపురం కూడలి వద్ద వాహనదారులకు సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మైనర్లు వాహనాలు నడపాదన్నారు. బైక్‌పై ముగ్గురు వ్యక్తులు ప్రయాణం చేయవద్దని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు.

పాలస్తీనాపై దాడులను ఆపాలి

పర్లాకిమిడి: అమెరికా అండతో ఇజ్రాయెల్ పాలస్తీనాపై గత రెండేళ్ల నుంచి దాడులు చేస్తుందని, దానికి ఇరాక్ మొదలైన దేశాలు వత్తాసుపలుకుతున్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి దొండపాణి రైతో అన్నారు. గజపతి జిల్లా పర్లాకిమిడి సిపిఎం కార్యాలయంలో వామపక్ష, ప్రజాసంఘాల నాయకులతో కలిసి సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో ఆదివాసులకు, దళితులకు భద్రత లేకుండా పోయింద న్నారు. కేంద్ర ప్రభుత్వం దేశ అటవీ, ఖనిజ సంపద కార్పొరేట్ సంస్థలకు దోచిపెడుతున్నాయన్నారు. బంగా రయ్య, శ్రీను బెహరా, ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యదర్శి పైల మురళి, సామాజిక కార్యకర్తలు రొక్కం లోక నాథం, వై. రంగారావు, కామేష్‌సాహు, భాస్కరరావు, కె. రాములు, లింగరాజ్‌దొలై, మజిస్ సబర్, త్రినాథ్ పాల్గొన్నారు.